నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శనివారం 16 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 16, 2023
RANGAREDDY
పేజీలు : 8
PAGES





6

# ఆవిష్కరణలకు వేళాయె..




## ఈ నెలలో వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహణకు విద్యాశాఖ కార్యాచరణ

## భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు దోహదపడనున్న ఎగ్జిబిషన్లు

## ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సదవకాశం

**పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లోని** సృజనాత్మకత, శాస్త్రీయ నైపుణ్యం వెలికి తీసేందుకు ఏటా నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)ల నిర్వహణకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తున్నది. ఈ నెలలోనే ప్రదర్శనలను చేపట్టనుండగా.. అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నది. మరోవైపు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నూతన ఆవిష్కరణలు చేపట్టే దిశగా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆవిష్కరణల్లో అవకాశం కల్పించనున్నారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన ఉన్నత పాఠశాలలు 1300 వరకు ఉన్నాయి. సామాజిక సమస్యలకు పరిష్కారం చూపేలా విద్యార్థుల ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావడంతోపాటు వారు భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడనున్నాయి. ప్రాజెక్టుల రూపకల్పనకు ఆర్థిక సహకారం అందించడంతోపాటు జిల్లా నుంచి జాతీయ స్థాయి వరకు పోటీలు నిర్వహించి, అవార్డులు అందించి విద్యార్థులను ప్రోత్సహించనున్నారు. ఈ పోటీలను మూడు దశల్లో నిర్వహించనుండగా.. ముందుగా పాఠశాల, మండల స్థాయిలో నిర్వహిస్తారు. అనంతరం నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తారు. అక్కడ నిర్వాహకులు ప్రాజెక్టులను జాతీయ స్థాయికి ఎంపిక చేసి చివరి దశలో విజేతలను ప్రకటిస్తారు.

-రంగారెడ్డి, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)



# ఆరోగ్యసేవల కోసం దత్తత




7

- పేద కుటుంబాలను అడాప్ట్ చేసుకోనున్న మెడికల్ విద్యార్థులు
- ఒక్కో విద్యార్థి ఐదు ఫ్యామిలీల చొప్పున..
- ఆరోగ్య సమాచారం సేకరించి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయనున్న మెడికోలు
- వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన
- అనారోగ్య సమస్యలుంటే మెరుగైన వైద్యానికి సిఫారసు
- ఈ నెలాఖరు నుంచి దత్తత కార్యక్రమం షురూ

**గ్రామీణ ప్రజల ఆరోగ్యంపై** వికారాబాద్ జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. పల్లెల్లోని పేదలు అనారోగ్య సమస్యలపై కనీస అవగాహన లేక నిర్లక్ష్యం చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. దీన్ని అధిగమించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. 20 గ్రామాలకు ఒక పీహెచ్‌సీతోపాటు ఐదారు గ్రామాలకు ఒక సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేసినా ప్రజలు సరిగా సద్వినియోగం చేసుకోవడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకున్న అధికారులు పేద కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థులతో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఆరోగ్య సేవలందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక్కో విద్యార్థి ఐదు కుటుంబాల చొప్పున దత్తత తీసుకొని పూర్తి ఆరోగ్య సమాచారాన్ని సేకరించి హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేయనున్నారు. సాధారణ రోగాలుంటే తగిన సలహాలు ఇవ్వడంతోపాటు తీవ్రమైన సమస్యలుంటే వైద్యులకు సమాచారం చేరవేసి తగిన చికిత్స అందేలా చూస్తారు. ఈ నెలాఖరు నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నది.

–వికారాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)



రన్నింగ్ పోటీని ప్రారంభిస్తున్న డీడబ్ల్యూవో లలితకుమారి

# దివ్యాంగులూ.. అన్ని రంగాల్లో రాణించాలి

- వికారాబాద్ డీడబ్ల్యూవో లలితకుమారి
- దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహణ

7